నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
జీవీకే మాల్ - కూకట్‌పల్లి 10.45am
ASIAN cine. ఏషియన్ సినీమాక్స్ - ఏఎస్‌రావునగర్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm
తిరంరాజ్ 70 - తుంగతుర్తి | శ్రీనివాస 70 - వర్ధన్నపేట్ | భవాని 70 - కొత్తకోట | రంగ 70 - వనపర్తి | భువనేశ్వరి 70 - బిజా
విశ్వరూప 70 - కొత్తగూడెం | హరిహర 70 - జమ్మికుంట | సీతారామ 70 - ఇల్లందు | మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ | శ్రీనివాస 70 - ఆమనగల్

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?



నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు

ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గ మధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉద్రిక్తత మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పటాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తామ"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా



జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కపిష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు... వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పామైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరి





పింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.

రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమిర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలింగే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



కాటారం, మార్చి 13: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం మండలం చింతకాని గ్రామ పంచాయతీ పరిధి జగ్గయ్యపల్లికి చెందిన అంబటి హరీశ్‌రెడ్డి (30) తనకున్న రెండెకరాలతోపాటు ఎకరం భూమి కౌలుకు తీసుకొని నాలుగేళ్లుగా పత్తి సాగు చేస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లతో సరిగా దిగుబడి రాలేదు. పెట్టుబడులకు తెచ్చిన అప్పులు రూ. 6 లక్షలు తీర్చలేని పరిస్థితికి చేరుకున్నాడు. దీంతో మనస్తాపం చెందిన హరీశ్‌రెడ్డి ఈనెల 10న సుబ్బయ్యపల్లి వద్ద పురుగుల మందు తాగాడు. తన స్వగ్రామంలోని పెదనాన్న కుమారుడికి ఫోన్ చేసి ఈవిషయం చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన అక్కడికి చేరుకొని హరీశ్‌రెడ్డిని పరకాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందుతున్న క్రమంలోనే హరీశ్‌రెడ్డి బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య దుర్గ, ఎనిమిది నెలల కుమారుడు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం


మహదేవపూర్ రూరల్, మార్చి 13 : మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు బుధవారం శ్రమదానం చేశారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల్లో వారం రోజులపాటు స్పెషల్ శ్రమదానం కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా మండలంలోని సూరారం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసి చెత్తాచెదారాన్ని తొలగించారు. ప్రోగ్రాం అధికారి వంగ పరుశరాములు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొంగాలలో కమ్యూనిటీ 'కాంటాక్ట్'

వాజేడు, మార్చి 13: మండలంలోని కొంగాల గిరిజన గ్రామంలో వాజేడు ఎస్సై చవళ్ల వెంకటేశ్వరరావు నేతృత్వంలో బుధవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. వేకువజామున సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులతో గ్రామంలోని ప్రతి ఇంటినీ సోదా చేశారు. కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఎస్సై సమావేశమయ్యారు. యువత గంజాయి, నాటుసారా తదితర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు.

బాలకుమారస్వామిని దర్శించుకున్న డీఎంహెచ్‌వో

ములుగు, మార్చి 13: ములుగు మండలం అంకన్నగూడెంలోని బాలకుమారస్వామి దేవాలయాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన ధర్మకర్త ఆయన కుటుంబ సమేతంగా దేవున్ని దర్శించుకొని పూజలు చేశారు. ఇటీవల నాలుగురోజుల పాటు ప్రధాన జాతర జరగగా గురు, శుక్రవారాలలో తిరుగువారం పండగ నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.



WANTED

★ హనుమకొండలో మా సంస్థ నందు పనిచేయుటకు 3 వీలర్ బ్యాచ్ కలిగిన డ్రైవర్ + సప్లై బాయ్ కావలెను. సంప్రః 9666717040, 9390562110

AJW-14210

WANTED HOSPITAL STAFF

★ GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు LAB టెక్నీషియన్స్ అనుభవంగలవారు కావలెను. సంప్రః గార్డియన్ హాస్పిటల్, ములుగు "X" రోడ్, వరంగల్. 12 to 2 pm.

AJW-0361

కావలెను

★ A to Z బజార్ నందు సెక్యూరిటీగా పనిచేయుటకు అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. సంప్రః A to Z Bazar, అదాలత్ సర్కిల్, HNK. Cell : 9059040017

AJW-14208

WANTED

★ ప్రముఖ బ్యూటీ పార్లర్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన లేడీవర్కర్ కావలెను. ఉచిత వసతి + రూమ్ + భోజనం కలదు. సెల్ : 9951716914.

AJM-11602

సెక్యూరిటీ గార్డ్సు వెంటనే కావలెను

★ WGL, HNK నందు గల Show Rooms, Hospitals నందు సెక్యూరిటీ గార్డ్సు వెంటనే కావలెను. మరియు మా ఆఫీస్ నందు ఆఫీస్ అసిస్టెంట్ వెంటనే కావలెను. జీతం : 10,000/- to 15,000/-. సం.ప్రః 6309922608.

AJW-0365

కావలెను

★ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేసేందుకు గృహిణులు, ప్రైవేట్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు కావలెను. జీతం / కమీషన్. పార్ట్ టైమ్ / వర్క్ ఫ్రమ్ హోం, ఇంటర్ పాసై ఉండాలి. సంప్రః 9063020149

AJW-177990

కావలెను

★ ఇంట్లో పని చేయడానికి భార్యభర్తలు కావలెను. రూమ్ ఫ్రీ, జీతం (ఇద్దరికి కలిపి) 17,000/-. అడ్రస్ : యాదవనగర్ పెట్రోల్ పంప్, రెడ్డి కాలనీ, హన్మకొండ. సెల్ : 9581501234

AJW-177988

WANTED DRIVERS

★ భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావలెను. Phone Call Timings 11 am to 6 pm. Cell : 9396991649

AJW-5853

WANTED HELPERS

★ భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి హెల్పర్స్ కావలెను. Salary : 14,000/-. Phone Call Timings 11 am to 6 pm. Only Boys. Cell : 9396991649

AJW-5854

HOUSE FOR SALE

★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్రః 7660008666, 8309035091

AJW-27476

FLATS FOR SALE

★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్రః 7660008666, 8309035091

AJW-27475

PLOTS FOR SALE

★ GWMC & KUDA అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో అమ్మబడును. కేవలం 15,000/-లకు గజం మాత్రమే. సంప్రః 9849992488

AJW-5851

HOUSE FOR SALE

★ హన్మకొండ, NGO's Colony లో గల 160 చ॥గ॥ల 2 BHK, G+1 ఇల్లు అమ్మబడును. సంప్రః 8074106289, 9491941487

AJW-177986

BUILDING FOR SALE

★ హన్మకొండ రాంనగర్‌లో 300 చ.గ.ల G+2 3ఫ్లోర్ గల కొత్త బిల్డింగ్ EACH FLOOR 2200Sft. తో అమ్మకానికి రెడీగా ఉంది. సం.ప్ర.॥ 9849385402

AJW-5842

HOUSE FOR SALE

★ ములుగు రోడ్ కాకతీయ జువెల్ టౌన్ష్ ములుగుపతి దెంపెటికి దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091

AJW-27477

RENTAL FOR SCHOOL BUILDING

★ Station Ghanpur (Mdl), Shivunipally (Vill) లోని Aditya Model School Building Rental కు ఇవ్వబడును. ఆసక్తిగలవారు స్కూల్‌లో సంప్రదించగలరు. Cell : 9391180737, 8374650070, 8555909524

AJW-5852

CHANGE OF NAME

★ I, P.SWAPNA (Old Name), H.No. 1-7-760/402, Thota Enclave, Shanthi Nagar, Behind Spencers, Adalath, Hanumakonda Town & Dist. - 506001, T.S., have Changed my Name as JIDIGAM LAVANYA (New Name), W/o. JIDIGAM RAJENDRA PRASAD for all purposes.

AJW-5834

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273

వరంగల్ 9985406150 9985408173

జనగామ 9866431354

మహబూబాబాద్ 9985418040

తొర్రూర్ 9985418040

నర్సంపేట 9985418040

భూపాలపల్లి 9985401232

పరకాల 9985401232

ఉద్యోగులు ప్రజల కోసం పనిచేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

ములుగు, మార్చి 13: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కోసం పనిచేయాలని, క్షేత్రస్థాయిలో జనం అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగులో టీఎన్‌జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతామన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న డీఏను త్వరలో చెల్లిస్తామన్నారు. ఉద్యోగుల వల్లే ప్రజాపాలన విజయవంతంగా సాగుతోందని అభినందించారు. గ్రామాల్లోని సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, ములుగు యూనిట్(తాలుకా) అధ్యక్షుడు కొరండ్ల యుగెందర్‌రెడ్డి, కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, కోశాధికారి భూక్యా లాలూనాయక్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు ఆకుల రాజేందర్, ఖాజా షరీఫ్, బూర్గుల రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి

భూపాలపల్లి టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్‌ను ఆదరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్, గుర్రంపేట, బావ్‌సింగ్‌పల్లి, సుబ్బక్కపల్లి గ్రామాల్లో ఆమె బుధవారం పర్యటించారు. రూ.2 కోట్ల 34 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు మరింత అభివృద్ధి చెంది దేశంలోనే అగ్రగామిగా నిలుస్తాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం, రూ.500కే గ్యాస్, నిరుపేదలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, రూ. 10 లక్షలతో ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అమలవుతున్నాయన్నారు. రాష్ట్రం మరింత సంక్షేమం, అభివృద్ధి పథంలో నడవాలంటే కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించినట్టే పార్లమెంటు ఎన్నికల్లోనూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ములుగులో టీఎన్జీవోస్ డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మల్హర్, మార్చి 13 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వివిధ కార్పొరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మండలంలో ఆయన బుధవారం రాత్రి పర్యటించారు. మల్లారం, తాడిచర్లలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల్లోని పేదలల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నడూ ప్రజల గురించి ఆలోచించిన దాఖలా లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం అవలంబించిన తీరేమిటో ఇప్పటికే బహిర్గతమైందని వ్యాఖ్యానించారు. బ్యారేజీల్లో ఏదో చిన్నపాటి లోటుపాట్లు మాత్రమే ఉన్నాయని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తోందని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడటం విడ్డూరమన్నారు. తన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికే ఆయన ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మారు కాబట్టే అసెంబ్లీ ఎన్నికల్లో పట్టం కట్టారని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లోనూ ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మల్లారం కేజీబీవీ అదనపు తరగతులను ప్రారంభిసుతన్న మంత్రి శ్రీధర్‌బాబు

గ్రూప్స్ సిలబస్‌పై అవగాహన పెంచుకోవాలి

ములుగు కలెక్టరేట్, మార్చి 13: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు సిలబస్‌పై అవగాహన పెంచుకుని పాత ప్రశ్నపత్రాలను విశ్లేషించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.మల్లేశం అన్నారు. బుధవారం కళాశాల ఆవరణలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్‌సెల్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు జరగగా ఆయన పాల్గొని పలు అంశాల గురించి వివరించారు. గ్రూప్స్‌కు సన్నద్ధమయ్యే వారికి కళాశాల అధ్యాపకులు తరగతులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు కన్నుమూత

పెద్దవంగర/పాలకుర్తి, మార్చి 13 : పాత చెన్నూరు (ప్రస్తుత పాలకుర్తి) నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ వైద్య ఆరోగ్యశ్రీ ట్రస్టు మాజీ చైర్మన్ డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు(74) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. కొన్నిరోజులుగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర మాజీ దేవదాయశాఖ మంత్రి, దివంగత నెమురుగొమ్ముల యతిరాజారావు- ఉమ్మడివరంగల్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ విమలాదేవి దంపతులకు 1950 ఏప్రిల్ 3న సుధాకర్‌రావు జన్మించారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, కూతురు కార్తీక, కుమారుడు వెంకటఅనంతరావు ఉన్నారు.



26, 28 తేదీల్లో 'అవిశ్వాస' సభలు

మల్హర్, మార్చి 13: తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెప్యాల రామారావు, వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్‌రావుపై పలువురు సభ్యులు ఇచ్చిన అవిశ్వాసం నోటీసుపై సభలు జరగనున్నాయి. ఈనెల 26న చైర్మన్, 28న వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఈమేకు డీసీవో శైలజ ఆదేశాలు జారీ చేయగా ఇప్పటికే సభ్యులకు నోటీసులు అందాయి. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. చైర్మన్‌పై గత నెల 29న, వైస్ చైర్మన్‌పై ఈనెల 1న సభ్యులు డీసీవోకు నోటీసులు అందించిన విషయం విదితమే. దీనిపై చర్చించేందుకు తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో సభలు నిర్వహించనున్నారు.

జాగృతి అధ్యక్షురాలి జన్మదిన వేడుకలు

భూపాలపల్లి టౌన్, మార్చి 13: భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను భూపాలపల్లిలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతీ సంప్రదాయాలను కాపాడటంలో భారత జాగృతి వేదికగా కల్వకుంట్ల కవిత విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు తొలగించాలని వినతి

భూపాలపల్లిటౌన్, మార్చి 13: భూపాలపల్లి పట్టణ పరిధిలోని 17వ వార్డులో పాడైపోయిన స్తంభాలను వెంటనే తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఏఈ విశ్వాస్‌రెడ్డికి కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. రానున్నది వర్షాకాలం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు మచ్చ భద్రయ్య, రావుల పోశం, రంగు కొంరయ్య తదితరులు పాలొన్నారు.

పొలిటికల్ హైడ్రామా..!

3వ పేజీ తరువాయి

కాలేదని, అరూరి కోసమే ఈ స్థానాన్ని పెండింగ్ పెట్టిందన్న చర్చ జరుగుతోంది. ఇక అరూరి పోటీకి నో చెప్పడంతో అధినేత కడియం కావ్యను అభ్యర్థిగా ఖరారు చేశారన్న చర్చ జరుగుతోంది.

బీజేపీ ఎదురుచూసేది అరూరి కోసమేనా?

దేశవ్యాప్తంగా పలుస్థానాలకు రెండో జాబితాను ప్రకటించిన బీజేపీ రాష్ట్రంలో ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం, వరంగల్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. అయితే వరంగల్ స్థానాన్ని అరూరి రమేష్ కోసమే పెండింగ్‌లో పెట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సొంత జిల్లా కావడంతో వరంగల్ స్థానాన్ని పక్కాగా గెలిపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందుకే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలని ఆఫరు ఇచ్చినా అరూరి తిరస్కరించారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

'గోమాస'కు బీజేపీ టికెట్ దక్కడంపై హర్షం



కాటారం, మార్చి 13: మండలంలోని జాదరావుపేట గ్రామానికి చెందిన గోమాస శ్రీనివాస్‌కు బీజేపీ పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించారు. పార్టీ అధిష్ఠానం బుధవారం ప్రకటించిన జాబితాలో ఆయనకు చోటు దక్కింది. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న గోమాస శ్రీనివాస్ ఈ నెల 10న బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ సమక్షంలో బీజేపీలో చేరారు. 2009లో టీఆర్ఎస్ నుంచి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో గడ్డం వివేక్ చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన శ్రీనివాస్ 2019లో ఆ పార్టీ నుంచి ఎంపీ టికెట్ ఆశించి భంగపడ్డారు. ఇటీవల బీఆర్ఎస్ ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ కాంగ్రెస్‌లో చేరడం, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీ టికెట్ రేస్‌లో ఉండటంతో గోమాస శ్రీనివాస్ కమలం గూటికి చేరి టికెట్ సాధించారు. నేతకాని కులానికి చెందిన ఆయనకు ఎంపీ టికెట్ రావడంతో ఆ సామాజికవర్గంలో హర్షం వ్యక్తమవుతోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా ఫేర్‌వెల్‌డే

మహదేవపూర్ రూరల్, మార్చి 13 : మండల కేంద్రంతో పాటు సూరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఫేర్‌వెల్ డేను ఘనంగా నిర్వహించారు. టెన్త్ విద్యార్థులకు కింది తరగతుల విద్యార్థులు వీడ్కోలు పలికారు. విద్యార్థులంతా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని నృత్యాలు చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజుపేట జడ్పీహెచ్ఎస్‌లో..

మంగపేట: మండలంలోని రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హెచ్ఎం రావుల భాస్కర్‌రావు అధ్యక్షతన వీడ్కోలు కార్యక్రమం జరగ్గా మంగపేట సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, గ్రామ ప్రముఖులు జ్యోతి, ఉండవల్లి రమేష్, అఖిల్, నిఖిల్, సుధీర్, సమ్మారావు హాజరయ్యారు.

చింతకానిలో..

కాటారం: మండలంలోని చింతకాని జడ్పీహెచ్ఎస్‌లో ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పదోతరగతి విద్యార్థులకు మిగతా విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఓదెల రమ-బాపు దంపతులు, వారి కుమారులు రాజు, రాము పదో తరగతి విద్యార్థులకు తాజా మాజీ సర్పంచ్ ఫిరోజ్‌ఖాన్ చేతులమీదుగా పరీక్షా ప్యాడ్లు అందించారు. పాఠశాల విద్యార్థులకు భోజనసౌకర్యం కల్పించారు. పది పరీక్షా ఫలితాల్లో తరగతిలో మొదటిస్థానం సాధించినవారికి రూ.2000, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ.1000 బహుమతి అందిస్తామని ప్రకటించారు.

ఈజీఎస్ పనులు పకడ్బందీగా చేపట్టాలి

కాటారం, మార్చి 13: ఈజీఎస్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అదనపు అధికారి వసు మతి అన్నారు. మండలంలోని కొత్తపల్లి, కాటారం, నస్తూరుపల్లి జీపీల్లో ఆమె బుధవారం పర్యటించారు. కొత్తపల్లి, నస్తూరుపల్లి జీపీల పరిధిలో మినీ పర్కులేషన్ ట్యాంక్‌లో జరుగుతున్న వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనులను పరిశీలించారు. ఈజీఎస్ కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు గరిష్ఠంగా రూ.272 వస్తాయన్నారు. ఉదయం 6 గంటలకే పనులకు వస్తే ఎండలబారి నుంచి ఇబ్బంది లేకుండా వెళ్లొచ్చన్నారు. కాటారం జీపీలో తెలంగాణకు హరితహారంలో భాగంగా చేపట్టిన నర్సరీని పరిశీలించారు. నర్సరీపై షేడ్‌నెట్ ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం మొక్కలకు నీళ్లు పట్టాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 85శాతం మొక్కలు బతికేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఉపేంద్రయ్య, ఏపీవో వెంకన్న, ప్లాంటేషన్ సూపర్వైజర్ శ్రీకాంత్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రవళి, మనోజ్, పంచాయతీ కార్యదర్శులు రాకేష్, జ్యోత్స్న, సతీష్, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేట, మార్చి 13: వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి సమీక్ష సమావేశం బుధవారం జరగగా ఆమె మాట్లాడారు. అన్ని గ్రామపంచాయతీల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరగాలని, అందుబాటులో ఉన్న 15వ ఫైనాన్స్ ఫండ్‌ను తాగునీటి సమస్యలకు వినియోగించాలన్నారు. చేతిపంపులు వినియోగంలోకి వచ్చేవిధంగా చూడాలని, ఎక్కడా మరమ్మతులు లేకుండా చేతిపంపులు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేష్, ఇంట్రా ఈఈ ఎంబీ సుభాష్, డీపీవో స్వరూపరాణి, ఎంపీడీవో జవ హర్‌రెడ్డి, తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీవో సాజిదాబేగం, మెడికల్ ఆఫీసర్లు చంద్రకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

వివాహిత కిడ్నాప్‌నకు యత్నం

చిట్యాల, మార్చి 13: వివాహితను కిడ్నాప్ చేసేందుకు ఓ గ్యాంగ్ ప్రయత్నించిన సంఘటన భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని వివాహిత భోజనం చేశాక బయట ఉన్న సామగ్రిని ఇంట్లోకి తీసుకెళ్తుండగా ఓ కారు వచ్చి ఆగింది. ఓ వ్యక్తి ఆమె వద్దకు వెళ్లి కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. దీంతో ఆ మహిళ కేకలు వేసింది. దీంతో ఆమె భర్త, పక్క ఇంట్లో నిద్రిస్తున్న బంధువులు బయటకు వచ్చారు. మహిళ కేకలు వినిపించడంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. కిడ్నాప్‌నకు యత్నించిన వ్యక్తి పారి పోతుండగా ఆ మహిళ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించినట్టు తెలిసింది. కారులో పారిపోయిన ఇద్దరి కోసం గాలిస్తున్నారు. కిడ్నాపర్లు హైదరాబాద్ నుంచి వచ్చినట్టు తెలిసింది. పూర్తి వివరాల తెలియాల్సి వచ్చింది.

ఇంటర్ పరీక్షకు 80 మంది గైర్హాజరు

భూపాలపల్లిటౌన్, మార్చి 13: ఇంటర్మీడియట్ పరీక్షకు బుధవారం 80 మంది గైర్హాజరయ్యారని జిల్లా నోడల్ అధికారి దేవరాజన్ తెలిపారు. జిల్లాలో ఎనిమిది కేంద్రాల్లో రసాయన శాస్త్రం-1, వాణిజ్య శాస్త్రం-1, బ్రిడ్జి కోర్సు పేపర్ -1 పరీక్షలు జరిగాయి. 1,776 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 1,696 మంది విద్యార్థులు హాజరయ్యారని, మరో 80 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

నౌశ్యతండాలో వైద్యశిబిరం

ములుగు కలెక్టరేట్, మార్చి 13: ములుగు మండలంలోని శివతండా గ్రామపంచాయతీ పరిధిలో గల నౌశ్యతండాలో బుధవారం వైద్యశిబిరం జరిగింది. ఈసందర్భంగా జిల్లా టీబీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ పోరిక రవీందర్ గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జ్వర పీడితులను పరీక్షించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా జబ్బుబారిన పడితే సమీపంలోని ఆరోగ్యకేంద్రంలో వైద్యపరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందకిషోర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కరెంటు తీగలు అమర్చితే చర్యలు తప్పవు

గోవిందరావుపేట, మార్చి 13: మండలంలోని గ్రామాల్లో రైతులెవరైనా పంట పొలాల వద్ద కరెంటు తీగలు అమర్చితే చర్యలు తప్పవని పస్రా ఎస్సై కమలాకర్ హెచ్చరించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుంపెల్లిగూడెంలో ఆయన ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామస్థులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాధ్యతలు స్వీకరించిన సింగరేణి ఓఎస్డీ హుస్సేన్

కాకతీయఖని, మార్చి 13: సింగరేణి భూపాలపల్లి ఏరియా ఓఎస్డీగా హబీబ్ హుస్సేన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఏరియా జీఎం శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేశారు. సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నేడు డిస్మిస్డ్ కార్మికులకు మెడికల్ టెస్ట్

కాకతీయఖని, మార్చి 13: సింగరేణిలో పనిచేస్తూ డిస్మిస్ అయిన కార్మికులకు గురువారం మెడికల్ టెస్టు నిర్వహించనున్నారు. డిస్మిస్ అయిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు ఈనెల 6న కార్పొరేట్ అధికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలో 48 మంది డిస్మిస్ కాగా అర్హతలనుబట్టి 12 మందిని తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని తెలుస్తోంది. వీరికి గురువారం ఏరియా సింగరేణి ఆస్పత్రిలో మెడికల్ టెస్ట్ నిర్వహించనున్నారు.

బస్సు సర్వీసు ప్రారంభం

రేగొండ, మార్చి 13: మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారంప్రారంభించారు. పరకాల నుంచి రేగొండ, జగ్గయ్యపేట, గోరికొత్తపల్లి మీదుగా ములుగు వరకు ఈ సర్వీసు కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మి, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, నాయకులు నర్సన్న, క్రిష్టయ్య, ఉమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి

మల్హర్, మార్చి 13: మూడు నుంచి ఐదేళ్ల వయసు లోపు ప్రీస్కూల్ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సీడీపీవో రాధిక అన్నారు. తాడిచర్ల, వల్లెకుంట, మల్లారంతోపాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి, పోషణ్ అభియాన్ డీపీఏ స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న ఇద్దరిపై కేసు

వాజేడు, మార్చి 13: గుడుంబాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై పేరూరు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై జి.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. 163వ జాతీయ రహదారి కృష్ణాపురం వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి గుడుంబాను తరలిస్తూ ఇద్దరు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి సుమారు 22 లీటర్ల గుడుంబా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన చెందిన మాడుగుల ముసలయ్య, కొప్పుసూరుకు చెందిన కొగిల వెంకటేశ్‌పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

వెంకటాపూర్(రామప్ప), మార్చి 13: సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సర్వర్ 74వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు శ్రీకాంత్, మహబూబ్ పాషా, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా.. టిప్పర్, ఎక్స్‌కవేటర్ స్వాధీనం

మహదేవపూర్, మార్చి 13: గోదావరి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్న ఘటన మంగళవారం రాత్రి వెలుగు చూసింది. మండల కేంద్రంలోని బొమ్మాపూర్ క్రాస్ సమీపంలో కొంత మంది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను డంప్ చేస్తున్నారు. అక్కడి నుంచి టిప్పర్ల ద్వారా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. టీఎస్ఎండీసీ ద్వారా ఇసుకను ప్రభుత్వమే విక్రయాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి ఇసుకను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే స్థానిక అవసరాల నిమిత్తం కొందరు గోదావరి నుంచి నేరుగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసలుకు దీనిపై సమాచారం అందడంతో మంగళవారం అర్ధరాత్రి మహదేవపూర్ ఎస్సై అక్కడికి చేరుకున్నారు. ఓ టిప్పర్‌లోకి నంబరులేని ఎక్స్‌కవేటర్ ద్వారా ఇసుకను లోడ్ చేస్తుండగా పట్టుకున్నారు.